తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శిగా

పబ్బు శ్రీనివాస్ గౌడ్ నియామకం

విశ్వంభర, ఎల్బీనగర్ : తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి గా పబ్బు శ్రీనివాస్ గౌడ్ నియామకం అయ్యారు. ఈ మేరకు తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం చైర్మన్ డా. కాచం సత్యనారాయణ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నాడు. అనంతరం పబ్బు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఉద్యమకారుల ఆకాంక్షల కోసం పోరాటం చేస్తానని తెలిపారు. ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అన్నారు.

అక్రమంగా రేషన్ బియ్యం తరలింపు

26 క్వింటాళ్లు స్వాధీనం.. నిందితుడి అరెస్ట్

విశ్వంభర, నాగోల్ : పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగులోకి వచ్చింది. నాగోల్ పోలీసుల వాహన తనిఖీల్లో భాగంగా 26 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని నిందితుడిని అరెస్ట్ చేశారు.నాగోల్ పోలీస్ స్టేషన్ సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ తెలిపిన వివరాల ప్రకారం... ఉమ్మడి నల్లగొండ జిల్లా తుర్కపల్లి మండలం పెన్ పహాడ్ గ్రామానికి చెందిన రవి నాయక్ అనే వ్యక్తి టీఎస్ 30 టీఏ 4286 నంబర్ గల టాటా ఏస్ వాహనంలో భారీగా రేషన్ బియ్యాన్ని అక్రమంగా శంషాబాద్ ప్రాంతానికి తరలిస్తున్నాడు. ఈ నేపథ్యంలో మంగళవారం నాగోల్ చౌరస్తా వద్ద ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాధారణ వాహనాల తనిఖీలలో భాగంగా సంబంధిత వాహనంపై అనుమానం కలగడంతో పోలీసులు దానిని ఆపి తనిఖీ చేశారు. తనిఖీలలో వాహనంలో పెద్ద మొత్తంలో రేషన్ బియ్యం నిల్వ ఉంచి తరలిస్తున్నట్లు గుర్తించారు. పరిశీలనలో భాగంగా వాహనంలో సుమారు 26 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉన్నట్లు శంషాబాద్ ప్రాంతంలోని ఇటుక బట్టీల లో పనిచేసే కూలీలకు విక్రయించేందుకు వెళుతున్నట్లు నిర్ధారించినట్లు సిఐ పేర్కొన్నారు. ఈ ఘటనపై నిందితుడిపై 7 ఈసీ పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేసిన పోలీసులు, స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని పౌరసరఫరాల శాఖ అధికారులకు అప్పగించారు. అనంతరం నిందితుడిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు.

హరీశ్ రావు ముందస్తు అరెస్ట్ దుర్మార్గం

- మాజీ కార్పొరేషన్ చైర్మన్ దేవీప్రసాద్

విశ్వంభర, హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా పాలన పేరు మీద చేస్తున్న భూ కబ్జాలు, భూ ఆక్రమణలు, అవినీతి, హామీల వైఫల్యాన్ని ప్రశ్నిస్తూ ప్రజా సమస్యల పై నిరంతరం పోరాడుతున్న బీ ఆర్ ఎస్ నేతలను అక్రమంగా చేసిన అరెస్టు లను తీవ్రంగా ఖండిస్తున్నాం అని మాజీ కార్పొరేషన్ చైర్మన్ దేవి ప్రసాద్ అన్నారు. ముఖ్యమంత్రి మేము ఎవరిని అరెస్టు చేయడంలేదు స్వేచ్ఛగా తిరిగే హక్కు ఉందని,మమ్ములను విమర్శించినా అధికారం ఉపయోగించడం లేదు అని చెప్పిన 24 గంటలు గడవక ముందే పరిగి పర్యటనకు పోవలసిన హరీష్ రావు, సబితా ఇంద్రా రెడ్డి తో సహా బీ ఆర్ ఎస్ నేతలను ఎందుకు అరెస్ట్ చేశారో ముఖ్యమంత్రి జవాబు చెప్పాలి అని అన్నారు.హరీష్ రావు, కేటీఆర్ యిటీవల బయట పెట్టిన భూ కుంభకోణాలు ప్రభుత్వానికి వణుకు పుట్టిస్తున్నాయి అని, నిత్యం నిరంతరం ప్రభుత్వ దుర్మార్గాలను ఆధారాలతో సహా ఎత్తి చూపుతూ, ప్రజలకు వివరిస్తూ చైతన్యం చేస్తున్న హరీష్ రావు అరెస్ట్ ప్రభుత్వ పరాకాష్టకు నిదర్శనం అని నిర్బంధాలు చేసినా, అరెస్టులు చేసినా బీ ఆర్ ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వంలో పోరాటాలను ఉధృతం చేస్తుంది అని తెలిపారు. ప్రజా కోర్టులో ప్రభుత్వానికి శిక్ష తప్పదు అని హెచ్చరించారు.

టాస్ ఎవరిది? మ్యాచ్ ఏ టీమ్ గెలుస్తుంది? ఈ ప్రకటనలతో జాగ్రత్త: సజ్జనార్

విశ్వంభర, హైదరాబాద్: ఐపీఎల్ క్రికెట్ ఫీవర్‌ని ఆసరాగా చేసుకొని కొందరు వ్యక్తులు చేస్తోన్న మోసపూరిత ప్రకటనలపై పోలీసులు అప్రమత్తమయ్యారు. కేవలం డబ్బు కోసం కొందరు ఇన్‌ఫ్లూయెన్సర్లు అసత్య ప్రచారాలు చేస్తూ సామాన్యుల్ని తప్పుదోవపట్టిస్తున్నారని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. టాస్ ఎవరిది? మ్యాచ్ ఏ టీమ్ గెలుస్తుంది? అని ముందే చెబుతామంటూ అమాయకుల్ని తమ ఛానెల్‌స్‌లో సబ్‌స్క్రైబ్ చేయించుకొని నిలువునా ముంచే బెట్టింగ్ ఊబిలోకి లాగుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి నకిలీ ప్రిడిక్షన్ ఛానళ్లలో చెప్పే మాటలు నమ్మి మోసపోవద్దని, కష్టార్జితాన్ని పోగొట్టుకోవద్దని ఈ సందర్భంగా సజ్జనార్ విజ్ఞప్తి చేశారు. ఈ తరహా ప్రమోషన్ల విషయంలో హైదరాబాద్ సైబర్ క్రైం విభాగం కఠినంగా వ్యవహరిస్తోందని తెలిపారు. గత నెల రోజుల వ్యవధిలో 494 పెయిడ్ ప్రకటనలు, వాటిని ప్రచారం చేస్తున్న 129 సోషల్ మీడియా ప్రొఫైల్‌స్‌ని బ్లాక్ చేయించినట్లు వెల్లడించారు. ఈ నిఘా నిరంతరం కొనసాగుతుందని, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని సజ్జనార్ హెచ్చరించారు. ఇలాంటి మోసపూరిత యాడ్స్ మీ దృష్టికి వచ్చినా, లేదా మీరు మోసపోయినా వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయాలని లేదా http://cybercrime.gov.in వెబ్‌సైట్‌లోనూ ఫిర్యాదు చేయొచ్చన్నారు.

ఏసీబీకి చిక్కిన అగ్రికల్చర్ వర్సిటీ అసోసియేట్ డీన్ గోవర్ధన్

విశ్వంభర, హైదరాబాద్: ఆచార్య జయశంకర్ అగ్రికల్చర్ వర్సిటీ అసోసియేట్ డీన్ గోవర్ధన్ అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు. ఒక వ్యక్తిన కంపెనీ నుంచి రూ.లక్ష లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కారు. ఈ క్రమంలో రాజేంద్రనగర్‌లోని అగ్రికల్చర్ కళాశాలతో పాటు, ఎల్బీనగర్‌లోని గోవర్ధన్ ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు.

చెర్లపల్లి సెంట్రల్ జైలులో మత్తు విముక్తి కేంద్రం

- "నివృత్తి" ని ప్రారంభించిన గవర్నర్

విశ్వంభర, జిహెచ్ఎంసి : చెర్లపల్లి సెంట్రల్ జైలులో "నివృత్తి" మత్తు విముక్తి కేంద్రాన్ని మంగళవారం తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి మహిళ, శిశు, వికలాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, వికలాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ డైరెక్టర్ బి. శైలజ , డీసీపీ, ఉప్పల్ జోన్ కె. సురేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, మత్తు పదార్థాల దుర్వినియోగం ఒక తీవ్రమైన సామాజిక, ప్రజా ఆరోగ్య సమస్యగా నిలుస్తోందని, దీనిని సమగ్రంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. తన రాజకీయ జీవితంలో అనేకసార్లు జైలుకు వెళ్లిన అనుభవం వల్ల ఖైదీలు,జైలు సిబ్బంది ఎదుర్కొనే సమస్యలను తాను బాగా అర్థం చేసుకున్నానని పేర్కొన్నారు. జైలు శాఖ మంత్రిగా పనిచేసిన సమయంలో జైలు పరిస్థితుల మెరుగుదలకు,సిబ్బంది సంక్షేమానికి అనేక చర్యలు తీసుకున్నానని చెప్పారు. ఖైదీలకు మానవీయ వాతావరణం కల్పించేందుకు జైళ్లలో ఫ్యాన్లు, టీవీలు వంటి సౌకర్యాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా సంస్కరణాత్మక కారాగార వ్యవస్థను బలోపేతం చేయడంలో తన మద్దతు కొనసాగుతుందని తెలిపారు. తెలంగాణ కారాగార శాఖ సంస్కరణాత్మక, మానవీయ దృక్పథంతో ముందుకు సాగుతున్నందుకు అభినందించారు. ముఖ్యంగా డా. సౌమ్య మిశ్రా నాయకత్వంలో జైళ్లలో మత్తు విముక్తి కేంద్రాల ఏర్పాటు వంటి వినూత్న కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ సందర్భంగా డా. సౌమ్య మిశ్రా మాట్లాడుతూ, చెర్లపల్లి జైలులో మత్తు విముక్తి కేంద్రం స్థాపన జైలు సంస్కరణల దిశగా ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు. మత్తు వ్యసనం కేవలం శిక్షాత్మక అంశం కాకుండా ప్రజా ఆరోగ్య సమస్యగా పరిగణించి వైద్య చికిత్స, కౌన్సెలింగ్ , నిరంతర పునరావాసం ద్వారా పరిష్కరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జైలు నుంచి విడుదలైన తరువాత కూడా ఖైదీలను ఫాలోఅప్ చేస్తూ మత్తు విముక్తి కేంద్ర సిబ్బంది సహాయం అందిస్తున్నారని తెలిపారు. కౌన్సెలింగ్ ,థెరపీ ద్వారా అనేక మంది ఖైదీలు తమ జీవితాలను మార్చుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు. మొత్తం 2,915 మంది ఖైదీలను స్క్రీనింగ్ చేయగా, 590 మంది ఖైదీలు కౌన్సెలింగ్, చికిత్స పొందినట్లు తెలిపారు. జైళ్లు ప్రస్తుతం సంస్కరణ కేంద్రాలుగా మారుతున్నాయని, ఖైదీలు గౌరవప్రదంగా తమ జీవితాలను పునర్నిర్మించుకునే అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. "నివృత్తి" కేంద్రాలు వైద్య సేవలు, మానసిక కౌన్సెలింగ్, పునరావాస సహాయం అందిస్తూ కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ప్రారంభోత్సవం అనంతరం గవర్నర్ చెర్లపల్లి ప్రిజనర్ అగ్రికల్చరల్ కాలనీని సందర్శించారు. అక్కడ ఖైదీలు , సిబ్బందితో మాట్లాడి వ్యవసాయ, వృత్తి ఆధారిత, సంస్కరణాత్మక కార్యక్రమాలను పరిశీలించారు. బ్లిక్‌ప్రైవేట్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన "ఏరియా 77" నేచర్ క్యాంప్, అడ్వెంచర్ పార్క్ను సందర్శించి ప్రశంసించారు. ఈ ప్రాజెక్ట్ ఓపెన్ ఎయిర్ జైలు ఖైదీలు, విడుదలైన ఖైదీలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, వినోదాత్మక, శిక్షణాత్మక కార్యకలాపాల ద్వారా పునరావాసానికి దోహదపడుతున్నదని పేర్కొన్నారు. అలాగే సేంద్రీయ వ్యవసాయం, తేనెటీగల పెంపకం, ఇతర జీవనోపాధి కార్యక్రమాలను పరిశీలించి ఖైదీలకు నైపుణ్యాలు అభివృద్ధి చేసి, క్రమశిక్షణ, బాధ్యతాభావాన్ని పెంపొందించడంలో ఈ కార్యక్రమాలు కీలకమని అభినందించారు. ఈ కార్యక్రమాలు జైళ్లను సంస్కరణ , సాధికారత కేంద్రాలుగా మారుస్తూ, ఖైదీలు సమాజంలో తిరిగి బాధ్యతాయుత పౌరులుగా స్థిరపడేందుకు సహకరిస్తున్నాయని గవర్నర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ ఎన్. మురళీబాబు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ (హైదరాబాద్ రేంజ్) డా. డి. శ్రీనివాస్, సెంట్రల్ ప్రిజన్ హైదరాబాద్ సూపరింటెండెంట్ ఎన్. శివకుమార్ గౌడ్ , చెర్లపల్లి సూపరింటెండెంట్ జి. ప్రమోద్ , పి ఏ సి చెర్లపల్లి సూపరింటెండెంట్ డి. భరత్ , ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ధోతి ఫంక్షన్‌కు హాజరైన వీ3, విశ్వంభర చైర్మన్ డా. కాచం

విశ్వంభర, ఆర్మూర్ : వీ3 ఛానెల్ స్టేట్ కరస్పాండెంట్ దుమ్మాజి నవీన్ కుమార్ , లావణ్య దంపతుల కుమారుడు సహర్ష్ ధోతీ ఫంక్షన్ కార్యక్రమం నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గం ఆలూరు మండల కేంద్రంలో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై చిరంజీవి సహర్ష్ ను ఆశీర్వదించిన వి3 ఛానెల్, విశ్వంభర దినపత్రిక చైర్మన్ డా. కాచం సత్యనారాయణ. వీరితోపాటు వి3 ఛానల్ డైరెక్టర్ కాచం సాయి , టెక్నికల్ హెడ్ కళ్యాణ్, ఇన్చార్జి పరమేష్, జనరల్ మేనేజర్ రాజు గుప్త, సీనియర్ కరస్పాండెంట్ లు ఏలే మహేష్, సురేష్ దండు, సీనియర్ వీడియో జర్నలిస్ట్ గజవెల్లి గురుమూర్తి, అఖిల్ , నరేష్, అడ్మిన్ సాగర్, కోడుమూరి దయాకర్, ఎర్రమాద కృష్ణారెడ్డి, పురేందర్, శ్రీధర్, రామ్ నరేష్, యాద శ్రీనివాస్, మురళి , ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పోరాటాల పార్టీకి ప్రజల అండ

- ప్రజల పక్షాన కార్మిక వర్గం పక్షాన నిలబడి పోరాడే ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ
- ఇంటింటికి సీపీఐ కార్యక్రమంలో జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డా. కే నారాయణ

విశ్వంభర రాజేంద్రనగర్ : పోరాటాల పార్టీకి ప్రజల అండ బూర్జువా పార్టీలకు ధనవంతులు అండగా ఉంటుందని కార్యక్రమంలో జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె నారాయణ అన్నారు. రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ పుర పాలక పరిధిలో మంగళవారం సిపిఐ పార్టీ చేపట్టిన ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కే నారాయణ పాల్గొన్నారు. కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ఇంటింటికి సిపిఐ లో భాగంగా శంషాబాద్ పట్టణంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా శంషాబాద్ మండల కేంద్రంలో బెంగళూరు హైవే పైన ఉన్న హోటల్ షాపులలో ప్రజలను కలిసి పార్టీ కరపత్రాలను పంచుతూ ప్రజలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా డాక్టర్ కే నారాయణ మాట్లాడుతూ... పోరాటాల పార్టీకి ప్రజలు అండగా ఉన్నారు, మోసాలు చేసే బూర్జువా పార్టీలకు ధనవంతులు అండగా ఉన్నారని అన్నారు . ఈ దేశంలో బూర్జువ వ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్, తెలుగు రాష్ట్రాలలో ఉన్న తెలుగుదేశం, టిఆర్ఎస్ పార్టీలకు ధనవంతులు విరాళాలు ఇచ్చి వారికి సంబంధించిన నిర్ణయాలను అసెంబ్లీ పార్లమెంటులలో రూపొందించుకుంటారని, పోరాడే కమ్యూనిస్టు పార్టీ ప్రజలతో విరాళాలు సేకరించి ఆ ప్రజల సమస్యలపై పోరాటం నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. భారత నేలపై సిపిఐ పార్టీ ఆవిర్భవించి వందేళ్లు అవుతుందని అధికారంలో లేకపోయినా ప్రజల పక్షాన కార్మిక వర్గం పక్షాన నికార్సుగా నిలబడి పోరాడే ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని ఆయన అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికా ఇజ్రాయిల్ ఇరాన్ పై చేస్తున్న యుద్ధం వల్ల పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ సమస్యలు ఏర్పడతాయని దానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని చెప్పడం దుర్మార్గమని ఆయన విమర్శించారు. విశ్వ గురువు అని చెప్పుకునే నరేంద్ర మోడీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏమి చెపితే వినే పరిస్థితి ఏర్పడిందని గతంలో ఏ ప్రధాని కూడా అమెరికాకు దాసోహం కాలేదని ట్రంప్ కు భయపడి లొంగిపోయిన నరేంద్ర మోడీ దేశ పరువు తీశాడని ఆయన విమర్శించారు. భవిష్యత్తులో కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న విధానాల పైన తెలుగు రాష్ట్రాలలో ఇక్కడి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల పైన పెద్ద ఎత్తున కమ్యూనిస్టులు ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో జాతీయ సమితి సభ్యుడు జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు మాజీ జిల్లా కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి, మండల కార్యదర్శి నర్రగిరి, ఏఐటియుసి మండల కార్యదర్శి గిలక రాజు, నరేష్ నాయక్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పోరాటాల పార్టీకి చేయూతనివ్వండి

విశ్వంభర, సరూర్ నగర్ : పోరాటాల పార్టీకి చేయూతనివ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బాతరాజు నర్సింహా, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు మారగోని ప్రవీణ్ అన్నారు. ఏప్రిల్ ఒకటి నుంచి 10వ తేదీ వరకు రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా మంగళవారం భగత్‌సింగ్ నగర్‌లో ఇంటింటికీ సీపీఐ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై ఇప్పటికే ఎన్నో పోరాటాలు చేశామని, భవిష్యత్‌లోనూ కొనసాగుతాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా సమితి సభ్యులు గ్యార క్రాంతికుమార్, రమావత్ సక్రు నాయక్, భగత్‌సింగ్ నగర్ కార్యదర్శి ఉష, ఎన్టీఆర్ నగర్ శాఖ కార్యదర్శి ఎండీ ఇస్మాయిల్, పార్టీ సీనియర్ నాయకుడు వర్రే ఇస్తారి, జిల్లా నాయకులు కరుణాచారి, ఇన్సాఫ్, సరూర్‌నగర్ మండల కార్యదర్శి జాహెద్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీ ల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి

ఉప్పల శ్రీనివాస్ గుప్తా

విశ్వంభర, నాగోల్ : ఎల్‌బి నగర్ నియోజకవర్గ పరిధిలోని నాగోల్ డివిజన్‌లో పలు కాలనీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు టి పీసీసీ ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ , రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త తెలిపారు. నాగోల్ డివిజన్ పరిధిలోని నర్సింహా స్వామి కాలనీ ఫేస్ 1, ఫేస్ 2, మల్లికార్జున కాలనీ , అనంతుల జంగారెడ్డి కాలనీలలో డిప్యూటీ కమిషనర్ రవీందర్ రెడ్డి , అసిస్టెంట్ ఇంజనీర్ కార్తిక్ , వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడం ప్రభుత్వ బాధ్యత అని, కాలనీల సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. స్థానిక ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోదని, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాగోల్ డివిజన్ నాయకులు చిరంజీవి గౌడ్, భవాని గౌడ్ ,ఆయా కాలనీల అధ్యక్షులు ,ప్రధాన కార్యదర్శి లు, కార్యవర్గం, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

చిలుక ఉపేందర్ రెడ్డి

విశ్వంభర, ఎల్బీనగర్ : మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ లోని సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం టెలిఫోన్ కాలనీ రోడ్ నెంబర్ 3 లో సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించారు. కాలనీలలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే నియోజకవర్గ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి సహకారంతో మహేశ్వరం నియోజకవర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచెన్న గారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్తీక్ , ఏ ఈ ప్రశాంతి, కాలనీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, సుబ్బారావు, రాజు, మధుసూదన్, మహిపాల్ రెడ్డి, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల డిమాండ్లు పరిష్కరించాలని మంత్రికి వినతి

విశ్వంభర, ఎల్బీనగర్ : కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో అమలు సాధన సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలో వికలాంగు సంక్షేమ శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్ ని సెక్రటేరియట్ లో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమ శాఖ ప్రత్యేక ఏర్పాటు చేయడం, బ్యాక్ లాక్ ఉద్యోగాలు నింపడం. వికలాంగుల పెన్షన్ 6000 తీవ్రవైకల్యం గల వికలాంగులకు 15000 పింఛన్ అమలు చేయడం. ఏఐసీసీ మేనిఫెస్టో ప్రకారం స్థానిక సంస్థలో రాజకీయ రిజర్వేషన్. అన్ని రకాల ఆర్టీసీ బస్సులలో వికలాంగులకు ఉచిత రవాణా కల్పించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో చెరుకు నాగభూషణం, కొలి నాగేశ్వరావు, వంశరాజు రామచంద్ర, ఆంజనేయులు గౌడ్, బుగ్గ మల్లేష్ యాదవ్, సైదులు శ్రీనివాస్, మారవేణి చంద్రశేఖర్ యాదవ్, వేణు గౌడ్, వీరేష్, నాగరాజు, అంజి, మల్లు, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.